GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in
టి-మీడియా
సామాజికం... ప్రజల పక్షం
మెయిన్
సంపుటి : 6 | సంచిక : 217 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శనివారం 23-03-2024 | పేజీలు : 3

21వ శతాబ్దపు 'పుష్పక్ విమానం' ప్రయోగం సక్సెస్

టీ మీడియా, మార్చి 22, న్యూఢిల్లీ : రెక్కలతో తయారు చేసిన 'స్వదేశీ స్పేస్ షటిల్'గా పిలిచే పుష్పక్ శుక్రవారం ఉదయం విజయవంతంగా ల్యాండ్ అయింది. దీంతో అంతరిక్షంలోకి ఉపగ్రహాలను ప్రయోగించిన వాహక నౌకలను మళ్లీ వినియోగించే ప్రక్రియలో భారత్ మరో మైలురాయిని దాటింది. కర్ణాటకలోని చిత్రదుర్గ జిల్లా ఏరోనాటికల్ టెస్ట్ రేంజ్ (ఎటిఆర్)లో ఈ ప్రయోగం చేపట్టింది. పరీక్షలో భాగంగా వైమానిక దళం హెలికాప్టర్ నుండి రాకెట్‌ను జారవిడిచిందని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) చీఫ్ సోమనాథ్ తెలిపారు. 21వ శతాబ్దపు పుష్పక్ ప్రయోగ ఫలితాలు 'అద్భుతమైనవి, ఖచ్చితమైనవి ' అని ఆయన అని పేర్కొన్నారు. ఈ ప్రయోగంతో దేశ సాంకేతిక సామర్థ్యాలు విస్తృతమవడంతో పాటు అంతరిక్ష యాత్రల ఖర్చును భారీగా తగ్గించవచ్చని అన్నారు. భారత వైమానిక దళం చినూక్ హెలికాప్టర్‌లో ఆర్ఎల్‌విని 4.5 కిలోమీటర్ల ఎత్తుకు తీసుకెళ్లి వదిలిపెట్టింది. రన్‌వే నుండి 4 కి.మీ దూరంల విడుదలైన తర్వాత, పుష్పక్ స్వయంగా క్రాస్ రేంజ్ కరెక్షన్‌లతో పాటు రన్‌వేపై ల్యాండ్ అయింది. బ్రేక్ పారాచూట్, ల్యాండింగ్ గేర్ బ్రేక్స్, నోస్ వీల్ స్టీరింగ్ సిస్టమ్ సాయంతో స్వయంగా ఆగినట్లు ఇస్రో ఓ ప్రకటనలో తెలిపింది.

రాజకీయ ఒడిదుడుకుల్లో గత సీఎం ల వారసులు

- ముఖ్యమంత్రి స్థానం వరకు వెళ్లడం కష్టమే
- ఆంధ్రప్రదేశ్‌లో అరడజనుకు పైగా నేతలు

ఈ ఎన్నికలు కాస్త ప్రత్యేకమే. ఎందుకంటే ఆంధ్రప్రదేశ్‌లో మాజీ ముఖ్యమంత్రుల వారసులు అరడజను మంది పోటీ చేస్తున్నారు. వారిలో చాలామంది లెగసీని కంటిన్యూ చేయలేక రాజకీయంగా ఒడిదుడుకుల్లో ఉన్నవారే. మరి ఈ ఎన్నికల్లో ఎలాంటి పర్ఫామెన్స్ ఇవ్వబోతున్నారు? మాజీ ముఖ్యమంత్రి వారసులం అని సగర్వంగా విజయకేతనం ఎగరేస్తారా? లేక విఫల నేతలుగా మిగులుతారా?

టీ మీడియా, మార్చి 22,అమరావతి : ఈ ఎన్నికలు కాస్త ప్రత్యేకమే. ఎందుకంటే ఆంధ్రప్రదేశ్‌లో మాజీ ముఖ్యమంత్రుల వారసులు అరడజను మంది పోటీ చేస్తున్నారు. వారిలో చాలామంది లెగసీని కంటిన్యూ చేయలేక రాజకీయంగా ఒడిదుడుకుల్లో ఉన్నవారే. మరి ఈ ఎన్నికల్లో ఎలాంటి పర్ఫామెన్స్ ఇవ్వబోతున్నారు? మాజీ ముఖ్యమంత్రి వారసులం అని సగర్వంగా విజయకేతనం ఎగరేస్తారా? లేక విఫల నేతలుగా మిగులుతారా? మా నాన్న ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి'. చాలా పవర్‌ఫుల్ డైలాగ్ కదూ..! తండ్రి ముఖ్యమంత్రి అయితే ఇక ఆ ఇంటి వారసులకు తిరుగే ఉండదు. ఎమ్మెల్యే కుమారుడే ఎమ్మెల్యే అవుతున్నప్పుడు, మంత్రి వారసులు పెద్ద పదవులు అనుభవిస్తున్నప్పుడు ముఖ్యమంత్రి వారసులు ముఖ్యమంత్రి కాలేరా? అలాంటి ఉదాహరణలు భారతదేశంలో బోలెడు. కానీ, ఒక్కోసారి సీన్ రివర్స్ అవొచ్చు కూడా. 'మా నాన్న ముఖ్యమంత్రి' అని చెప్పుకోడానికే తప్ప ఆ లెగసీని ఉపయోగించుకోలేని వాళ్లు బోలెడు. తెలంగాణలో జలగం వెంకట్రావు బెస్ట్ ఎగ్జాంపుల్. ఆంధ్రప్రదేశ్‌లోనూ అలాంటి నేతలు అరడజనుకు పైగా ఉన్నారు. నందమూరి తారక రామారావు. పార్టీ పెట్టిన 9 నెలల్లలోనే ముఖ్యమంత్రి అయ్యారు. ఇలాంటి రికార్డ్ మరెవరికీ లేదు. కాని, నందమూరి వారసులు చాలామందే ఉన్నా.. ఏ ఒక్కరూ ముఖ్యమంత్రి కాలేకపోయారు. ఆ స్థాయి వరకు కూడా వెళ్లలేకపోయారు. నందమూరి ఫ్యామిలీ నుంచి రాజకీయాల్లో యాక్టివ్‌గా ఉన్నది ఇద్దరే. ఒకరు నందమూరి బాలకృష్ణ. మరొకరు దగ్గుబాటి పురంధేశ్వరి. నందమూరి బాలకృష్ణ ఇప్పటి వరకు ఎమ్మెల్యే స్థాయిని దాటి ఏ పదవి చేపట్టలేదు. 2014లో మొదటిసారి ఎన్నికల్లో పోటీ చేశారు. టీడీపీకి కంచుకోట అయిన హిందూపురం నియోజకవర్గం నుంచి 16వేల ఓట్లకు పైగా మెజారిటీతో గెలిచారు. 2019లో వైసీపీ వేవ్‌లోనూ సత్తా చాటారు. ఇప్పుడు కూడా ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నారు. టీడీపీలో చంద్రబాబే సీఎం అభ్యర్థి, ఆ తరువాత స్థానం లోకేశ్‌కు వెళ్తుంది. అంటే, తన తండ్రి స్థాపించిన పార్టీలో ముఖ్యమంత్రి స్థాయి వరకు వెళ్లలేరనే అర్థం. ఏదైనా అద్భుతం జరిగితే తప్ప.నందమూరి వంశం నుంచి రాజకీయాల్లో యాక్టివ్‌గా ఉన్నది దగ్గుబాటి పురంధేశ్వరినే. తండ్రి స్థాపించిన టీడీపీలో కాకుండా కాంగ్రెస్ పార్టీ నుంచి రాజకీయ ప్రస్థానాన్ని మొదలుపెట్టారు. రెండుసార్లు ఎంపీగా గెలిచి, రెండుసార్లు ఎంపీ అభ్యర్థిగా ఓడిపోయారు. 2004లో మొదటిసారి బాపట్ల నియోజకవర్గం నుంచి, 2009లో విశాఖ నుంచి ఎంపీగా గెలిచారు. యూపీఏ ప్రభుత్వంలో కేంద్రమంత్రిగానూ చేశారు. ఆ తరువాత బీజేపీలో చేరి 2014లో రాజంపేట నుంచి ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. 2019లోనూ విశాఖ నుంచి ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో పురంధేశ్వరి సీఎం పీఠం వరకు వెళ్లాలంటే.. చాలా పొలిటికల్ జర్నీ చేయాలి. ఇక్కడ కూడా ఏదైనా మహాద్భుతం జరిగితే తప్ప ముఖ్యమంత్రి స్థానం వరకు వెళ్లడం కష్టమే.ఇక నారా లోకేశ్. చంద్రబాబు వారసుడిగా ముఖ్యమంత్రి స్థాయి వరకు వెళ్లగలిగే స్కోప్ ఉన్న లీడర్ లోకేశ్ ఒక్కరే కాబోలు. తెలుగు రాష్ట్రాల్లో ఆ ఛాన్స్ ఉన్న ఒకే ఒక్క లీడర్ కూడా. కాకపోతే, పోటీ చేసిన మొదటి ఎన్నికల్లోనే ఓటమి పాలయ్యారు. అందులోనూ, గత ప్రభుత్వం ఘనంగా చెప్పుకున్న రాజధాని ప్రాంతంలోనే ఓటమి చవిచూశారు. చంద్రబాబు రాజకీయ వారసుడిగా, టీడీపీకి భవిష్యత్ అధ్యక్షుడిగా ప్రొజెక్ట్ చేస్తున్న నారా లోకేశ్.. తొలి ఎన్నికల్లోనే ఓడిపోవడం ఓ సెన్సేషన్. ఎమ్మెల్సీగా, మంత్రిగా చేసినప్పటికీ.. ఎమ్మెల్యేగా గెలవలేకపోయారు. రాజకీయంగా పెనుమార్పులు జరిగి, ముఖ్యమంత్రి పదవికి టీడీపీలోనే ఇంకెవరైనా అడ్డొస్తే తప్ప.. సీఎం పీఠం నుంచి దూరం కావడం అనేది జరక్కపోవచ్చు. ఏదేమైనా 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు కుమారుడిగా ఓడిపోవడం ఓ చెరిపేయలేని రికార్డే.

నాదెండ్ల మనోహర్. మాజీ సీఎం నాదెండ్ల భాస్కర్‌రావు రాజకీయ వారసత్వాన్ని కొనసాగిస్తున్నారు గానీ.. ఆయనలా ముఖ్యమంత్రి స్థానానికి, ఆ స్థాయికి మాత్రం వెళ్లలేదు. ఇకపై వెళ్లడమూ అసాధ్యమనే చెప్పాలి. ప్రస్తుతం జనసేనలో నెంబర్-2 పొజిషన్‌లో ఉన్నారు నాదెండ్ల. ఆ పార్టీలో ఉన్నంత వరకు నెంబర్-2నే. జనసేన గనక అధికారంలోకి వస్తే.. పవన్ కల్యాణే సీఎం అవుతారు తప్ప నాదెండ్లకు నో ఛాన్స్. ఆమాటకొస్తే ఏ పార్టీలో చేరినా సీఎం పీఠం వరకు వెళ్లడం అసాధ్యమనే చెప్పాలి. నాదెండ్ల రాజకీయ ప్రస్థానంలో రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిస్తే.. మరో రెండుసార్లు ఓడిపోయారు. ప్రస్తుతం తెనాలి అసెంబ్లీకి పోటీ చేస్తున్నారు. ఈ రిజల్ట్ ఏమవుతుందో చూడాలి.కోట్ల జయసూర్యప్రకాశ్ రెడ్డి. ఈయన తండ్రి కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు రెండు సార్లు ముఖ్యమంత్రిగా చేశారు. కానీ, ఆయన పొలిటికల్ లెగసీని అందుకోలేకపోయారు. రాజకీయాల్లోకి వచ్చిన కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి.. యూపీఏ హయాంలో కేంద్రమంత్రిగా చేశారు. ప్రస్తుతం డోన్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. సో, ఏరకంగా చూసినా.. ముఖ్యమంత్రి స్థానం వరకు వెళ్లలేరు. అదే సమయంలో రాజకీయంగానూ చాలా ఒడిదుడుకులు ఎదుర్కొన్నారు. 2014లో వైసీపీ అభ్యర్థి చేతిలో ఓడిపోయారు కూడా.నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి 1992లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా చేశారు. ఆయన తనయుడు నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి.. మొదటిసారి ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. 2014లో కాంగ్రెస్ నుంచి పోటీ చేద్దామనుకున్నప్పటికీ.. అప్పటి విభజన పరిస్థితుల కారణంగా పోటీ నుంచి తప్పుకున్నారు. ఆ తరువాత బీజేపీలోకి వెళ్లి, 2018లో జగన్ పాదయాత్రలో వైసీపీలో జాయిన్ అయ్యారు. 2019లోనూ పోటీ చేయలేదు. ప్రస్తుతం వెంకటగిరి నుంచి పోటీ చేస్తున్నారు. ఒక విధంగా నేదురుమల్లి లెగసీని పర్ఫెక్ట్‌గా ఉపయోగించుకోలేదనే చెప్పాలి.

చివరగా **వైఎస్ షర్మిల** గురించి చెప్పుకోవాలి. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రాజకీయ వారసుడిగా సీఎం జగన్ ఉన్నారు. ఆయన పొలిటికల్ లెగసీని పర్ఫెక్ట్‌గా ముందుకు తీసుకెళ్లిన లీడర్ వైఎస్ జగన్మోహన్ రెడ్డి. ప్రస్తుతం వైఎస్ ఫ్యామిలీ నుంచి వైఎస్ షర్మిల రాజకీయాల్లో కొనసాగుతున్నారు. కాలం కలిసొస్తే కాంగ్రెస్ పార్టీ తరపున సీఎం అభ్యర్థిగా ఉండబోయేది షర్మిలనే కావొచ్చు. కాని, ఏపీలో అధికారానికి కాంగ్రెస్ పార్టీ చాలా దూరంలో ఉంది. పైగా ఇప్పటి వరకు ప్రత్యక్ష ఎన్నికల్లో ఒక్కసారి కూడా పోటీ చేయలేదు. ఈసారి పోటీ చేస్తారా, చేస్తే ఏ రిజల్ట్ వస్తుందనేది వేచి చూడాలి. మొత్తానికి సీఎం జగన్ తప్ప.. ఒక ముఖ్యమంత్రి కుమారుడు ముఖ్యమంత్రి అవడం ఏపీలో జరగలేదు. పొలిటికల్ జర్నీ అయితే సాగుతోంది గానీ.. వాళ్లేవరూ సీఎం పీఠం వరకు రాలేకపోయారు. ఇక మీదట ఎవరైనా వస్తారేమో చూడాలి.

ఫ్యాక్షన్ ఘటనల తో పోలీసుల యాక్షన్ ప్లాన్

-వెపన్స్ సరెండర్ చేయాలంటూ ఆదేశాలు..

టీ మీడియా, మార్చి 22,అమరావతి : సమయం లేదు మిత్రమా.. తుపాకులు సమర్పించండి అంటున్నారు ఏపీ పోలీసులు. వేర్వేరు కారణాలతో లైసెన్స్‌డ్ వెపన్స్ తీసుకున్న వాళ్లంతా తిరిగి ఇచ్చేయాలంటున్నారు. లేదంటే యాక్షన్ మరోలా ఉంటుందని హెచ్చరిస్తున్నారు. పోలీస్ ఆదేశాలతో జిల్లాలవారీగా గన్ డౌన్ ఊపందుకుంది. ఏపీలో ఎన్నికల యుద్ధం మొదలైంది. ప్రధాన పార్టీలు, నేతలు తమ తమ బలాలను ప్రదర్శించేందుకు సిద్ధమవుతున్నారు. బిజీ షెడ్యూల్‌తో ప్రజల్లోకి వెళ్లేలా వ్యూహాలు రచిస్తున్నారు. నేతల ప్లాన్స్ ఇలా ఉంటే.. ఎన్నికల క్రమంలో ఎలాంటి దుర్ఘటనలు చోటు చేసుకోకుండా పకడ్బందీ రక్షణ చర్యలు చేపడుతున్నారు పోలీసులు. ఎన్నికల కోడ్‌తో ప్రజలను ప్రలోభాలకు గురి చేసే డబ్బులు, బంగారం, ఇతర గిఫ్ట్‌ల రవాణాను ఎక్కడికక్కడ చెక్ పోస్టులు పెట్టి అడ్డుకుంటున్నారు. ఇదే సమయంలో అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగా లైసెన్స్‌డ్ గన్స్‌ను సరెండర్ చేయాలని సదరు వ్యక్తులకు ఆదేశాలు జారీ చేశారు పోలీసులు.ఆంధ్రప్రదేశ్‌లో 9వేలకు పైగా లైసెన్స్‌డ్ గన్స్ ఉన్నట్టు సమాచారం. ఎన్నికల కోడ్‌తో జిల్లాలవారీగా గన్‌లు డిపాజిట్ చేస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. విశాఖలో 728మంది దగ్గర లైసెన్స్ తుపాకులు ఉన్నాయి. వాటన్నింటిని హ్యాండోవర్ చేసుకున్నామన్నారు పోలీసులు. తిరుపతి జిల్లాలో 464 గన్స్‌కి 404 మాత్రమే డిపాజిట్ అయ్యాయి. ఈ జిల్లాలో 17మంది బ్యాంక్ సెక్యూరిటీకి కలెక్టర్, ఎస్పీలు మినహాయింపు ఇచ్చారు. మిగతా 43 వెపన్స్ సరెండర్ కావాల్సి ఉంది. చిత్తూరుజిల్లాలో 696 లైసెన్స్‌డ్ గన్స్‌కి మొత్తం డిపాజిట్ అయ్యాయి. కడపజిల్లాలో 774 వెపన్స్‌కి 683 డిపాజిట్ అయ్యాయి. 73 మినహా మిగతావన్నీ తిరిగి వచ్చేశాయన్నారు అధికారులు. అన్నమయ్య జిల్లాలో 796కి 774 గన్‌లు డిపాజిట్ అయ్యాయి. ఈ జిల్లాలో 32 లైసెన్స్ తుపాకులు బ్యాంక్ సిబ్బంది దగ్గర ఉన్నాయి.జాతీయ ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం.. నోటిషికేషన్ వెలువడిన వెంటనే.. యజమానులు తమ లైసెన్స్‌డ్ తుపాకులు లోకల్ పీఎస్‌లో అప్పగించాలి. ఒక్కో పోలీస్ స్టేషన్ పరిధిలో తుపాకి లైసెన్స్ ఉన్న వారి జాబితా ఇప్పటికే సిద్ధం చేసిన పోలీసులు.. వాళ్లందరికి మెసేజ్‌లు పంపించారు. నోటిఫికేషన్ వెలువడిన పదిరోజుల్లోగా తమ దగ్గరున్న ఆయుధాలను సమర్పించాలని పేర్కొన్నారు. సరెండర్ చేసిన వెపన్స్‌ని ఎన్నికలు అయిపోయాక లెటర్ చూపించి వాటిని తీసుకెళ్లే అవకాశం ఉంటుంది. లైసెన్స్ తీసుకున్న వారిలో చాలామంది ఇంకా తమ గన్‌లను డిపాజిట్ చేయలేదు. వీలైనంత త్వరగా వాటిని సబ్‌మిట్ చేయాలంటున్నారు పోలీసులు. లేదంటే ఎలక్షన్ కమిషన్ ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు.

రేవంత్ భవిష్యత్తును కూడా ఊహించలేం..

- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

టీ మీడియా, మార్చి 22, హైదరాబాద్: లోక్ సభ ఎన్నికలు సమీపిస్తుండటంతో తెలంగాణలో రాజకీయాలు హీటెక్కుతున్నాయి.. ఇప్పటికే.. అధికారాన్ని చేజిక్కించుకుని జోరు మీదున్న కాంగ్రెస్ పార్టీ.. తెలంగాణలోని 17 స్థానాల్లో రెండంకెల స్థానాలను కైవసం చేసుకునేందుకు సన్నాహాలను ప్రారంభించింది. ఈ మేరకు ఆర్థిక బలం, బలగం ఉన్న నేతలకు టికెట్లను కేటాయిస్తోంది. ఈ క్రమంలోనే ఫస్ట్ లిస్టులో 4, మూడో లిస్టులో 5 పేర్లను ప్రకటించింది. అయితే, ఖమ్మం లోక్ సభ స్థానంలో పోటీచేసే అభ్యర్థిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు.. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీలో ఖమ్మం సీటు హాట్ టాపిక్ గా మారింది.. పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు ప్రసాద్ రెడ్డి, భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని, తుమ్మల నాగేశ్వరరావు తనయుడు యుగంధర్ పోటీ పడుతున్నారు. అంతేకాకుండా.. వీ హనుమంతరావు లాంటి కాంగ్రెస్ సినీయర్ నేతలు కూడా ఖమ్మం టికెట్ ను ఆశిస్తున్నారు.. ఈ క్రమంలోనే.. పొత్తులో భాగంగా ఓ సీటును దక్కించుకున్న సీపీఐ పార్టీ ఖమ్మం సీటుపై మనసుపడింది. పొత్తులో భాగంగా ఖమ్మం లోక్ సభ సీటును తమకు కేటాయించాలంటూ కోరింది.. అది కుదరకపోతే.. వరంగల్ స్థానాన్ని అయినా తమకు కేటాయించాలంటూ డిమాండ్ చేస్తోంది..ఈ క్రమంలోనే.. తెలంగాణలో సీపీఐకి ఎంపీ సీటు కేటాయించాలన్న.. పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ సీటు కాంగ్రెస్ ఇస్తుందని ఆశిస్తున్నామన్నారు. సీపీఐకి ఇవ్వాలా లేదా అనేది కాంగ్రెస్ విచక్షణ అంటూ పేర్కొన్నారు. ఒకవేళ ఇవ్వకపోతే ఏం చేయాలనేది ఆలోచిస్తామని కూనంనేని పేర్కొన్నారు. బీజేపీకి 400 సీట్లు వస్తే ఏ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వాలు మిగలవంటూ సాంబశివరావు వ్యాఖ్యానించారు. ఇప్పటికే ఇండియా కూటమిలోని ఇద్దరు సీఎంల పని అయిపోయిందన్నారు. జార?ండ్, ఢిల్లీ సీఎంలని అరెస్ట్ చేశారంటూ పేర్కొన్నారు. ఇప్పుడే ఇలా ఉంటే.. రేవంత్ రెడ్డి భవిష్యత్తు కూడా ఊహించలేం అంటూ కూనంనేని సంచలన వ్యాఖ్యలు చేశారు.

సీఎం కేజ్రీవాల్‌కు బిగుస్తున్న ఉచ్చు

-కవిత సాక్షిగా మారితే మరిన్ని కష్టాలు

టీ మీడియా, మార్చి 22,ఢిల్లీ : మద్యం కేసులో ప్రభుత్వ ఎక్సైజ్ పాలసీకి సంబంధించి సంచలన విషయాలు బయటకు వస్తున్నాయి. ఎక్సైజ్ పాలసీకి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కవిత ప్రధాన సాక్షిగా మారవచ్చని తెలుస్తోంది. అయితే కవిత సాక్షిగా మారడంతో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌కు ఇబ్బందులు మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ కేసులో ప్రభుత్వ సాక్షులుగా ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి కనీసం 15 మంది కూడా సాక్ష్యం చెప్పవచ్చని తెలుస్తోంది. ఈ కేసు కారణంగా, సీఎం కేజ్రీవాల్‌కు 9 సార్లు సమన్లు ??పంపింది. ఆ తర్వాత గురువారం అర్ధరాత్రి కేజ్రీవాల్‌ను అరెస్టు చేసింది.ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో తెలంగాణ శాసన మండలి ఎమ్మెల్సీ కవితను మార్చి 15న ఈడీ అరెస్ట్ చేసింది. ఢిల్లీ లిక్కర్ పాలసీని రూపొందించి అమలు చేయడంలో ప్రయోజనాలను పొందేందుకు కవితతో పాటు మరికొందరు ఆప్ అగ్రనేతలైన అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియాతో కలిసి కుట్ర పన్నారని విచారణలో వెల్లడైందని ఈడీ పేర్కొంది. కవిత ద్వారానే సౌత్ లాబీ రూ.100 కోట్లు లంచం ఇచ్చి ఢిల్లీ ఎక్సైజ్ పాలసీలోకి ప్రవేశించింది.సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను గురువారం అర్ధరాత్రి అరెస్టు చేశారు. వరుసగా 9 సార్లు సమన్లు ??పంపారు. అయితే సీఎం కేజ్రీవాల్ ఒక్క సమన్‌కు కూడా హాజరు కాలేదు. ఆ తర్వాత 10వ సమన్లతో గురువారం రాత్రి కేజ్రీవాల్ ఇంటికి ఈడీ చేరుకుంది. అక్కడ ఆయనను 2 గంటల పాటు విచారించారు. అనంతరం అర్ధరాత్రి అరెస్టు చేశారు. ఈ కేసులో ఇప్పటికే ఆప్ నేతలు మనీష్ సిసోడియా, సంజయ్ సింగ్ జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. అయితే ఈడీ అరెస్ట్ చేయడంతో కేజ్రీవాల్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, దానిని ఆయన శుక్రవారం ఉపసంహరించుకున్నారు.

కాంగ్రెస్ లో లేబర్ పార్టీ విలీనం

టీ మీడియా, మార్చి 22,హైదరాబాద్: పార్లమెంట్ ఎన్నికల వేళ తెలంగాణలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. తెలంగాణ లేబర్ పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అధ్యక్షులు రమేష్, ఆయనతో పాటు వందలాది మంది కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ పేదలకు అండగా ఉండే పార్టీ అని అన్నారు. లేబర్ పార్టీని మనస్ఫూర్తిగా పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్లు ప్రకటించారు.

బెయిల్ పై ట్రయల్ కోర్టుకే వెళ్లండి

- ఎమ్మెల్సీ కవితకు సుప్రీం సూచన

టీ మీడియా, మార్చి 22, న్యూఢిల్లీ : మద్యం కుంభకోణం కేసుకు సంబంధించి బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్‌పై సర్వోన్నత న్యాయస్థానం శుక్రవారం విచారణ చేపట్టింది. బెయిల్ విషయంపై ట్రయల్ కోర్టుకే వెళ్లాలని సూచించింది. పిటిషన్‌లోని అంశాలపై ఈడీకి నోటీసులు ఇస్తామని సుప్రీం కోర్టు తెలిపింది. ప్రస్తుతం ఈ కేసు మెరిట్స్‌లోకి వెళ్లడం లేదని స్పష్టం చేసింది. బెయిల్ కోసం ట్రయల్ కోర్టుకు వెళ్లే స్వేచ్ఛ ఉందని ధర్మాసనం వివరించింది. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఈడీ కస్టడీలో ఉన్న సంగతి విదితమే. ఈ నేపథ్యంలో గురువారం కూడా కవితను ఈడీ అధికారులు ప్రశ్నించారు. ఇక, లిక్కర్ స్కాంకు సంబంధించి గత బుధవారం రాత్రి వరకు కవిత పీఏలు రాజేష్, రోహిత్‌లను ఈడీ అధికారులు విచారించారు. ఇప్పటి వరకు సీజ్ చేసిన ఫోన్ల లాక్ తీయించి అందులోని సమాచారం ఆధారంగా ఈడీ అధికారులు ప్రశ్నలు సంధించారు.

మరో రెండు స్థానాలకు అభ్యర్థుల పేర్లను ప్రకటించిన బిఆర్ఎస్

-ఒకరు మాజీ ఐఎఎస్, మరొకరు మాజీ ఐపిఎస్

టీ మీడియా, మార్చి 22 హైదరాబాద్ :మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా ఎమ్మెల్సీ, మాజీ కలెక్టర్ వెంకట్రామిరెడ్డి., నాగర్ కర్నూలు నుంచి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ బరిలోకి దిగనున్నారు.. ఈ మేరకు ఆ పార్టీ అధినేత టీ మీడియా, మార్చి 22,కెసిఆర్ ప్రకటించారు.. ఎర్రవెల్లి ఫామ్ హౌజ్ లో నేడు ఆయన మెదక్ ,నాగర్ కర్నూలు నేతలతో సమావేశమయ్యారు.. గతంలో మెదక్ కు ప్రకటించిన వంటేరు ప్రతాప్ రెడ్డి పోటీకి సముఖత వ్యక్తం చేయకపోవడంతో ఆయన స్థానంలో వెంటకరామిరెడ్డిని ప్రకటించారు.. ఇక బిఎస్పీ కి రాజీనామా చేసిన ప్రవీణ్ కుమార్ నాగర్ కర్నూల్ లోక్ సభ స్థానం నుంచి పోటీ చేయనున్నారు..

సుదీర్ఘకాలం జిల్లాలో అధికారిగా విధులు

వెంకట్రాంరెడ్డికి ఉమ్మడి మెదక్ జిల్లాతో అవినాభావ సంబంధం ఉన్నది. ఉమ్మడి జిల్లాలో అధికారిగా వివిధ హోదాల్లో సుదీర్ఘకాలం పనిచేశారు. డ్వామా పీడీ మొదలుకుని అడిషనల్ కలెక్టర్, జాయింట్ కలెక్టర్ గా, 2014 నుంచి 2017 వరకు ఉమ్మడి జిల్లా జేసీగా పనిచేశారు. ఆ తరువాత కొత్త జిల్లాల ఏర్పాటు తరువాత సిద్దిపేట జిల్లా కలెక్టర్ గా సుదీర్ఘకాలం ఐదేండ్లు పనిచేశారు. ఆ తరువాత మెదక్ జిల్లా ఇన్ చార్జి కలెక్టర్ గా కూడా ఇక సంవత్సరం పాటు విధులు నిర్వహించారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్ జిల్లాలో ఎక్కడి వెళ్లినా వెంకట్రాంరెడ్డి సుపరిచుతడని చెప్పుకోవచ్చు. మాజీ సీఎం కేసీఆర్ కు సన్నిహితుడిగా ప్రత్యేక గుర్తింపు పొందారు. ఈ కారణంగానే సర్వీసు ఉండగానే ఆయన తన పదవికి రాజీనామా చేయడంతో ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు కెసిఆర్ . కాగా సిద్దిపేట జిల్లాలో నిర్మించిన రంగనాయక్ సాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ ల నిర్మాణంలో వెంకట్రాంరెడ్డి ప్రధాన పాత్ర పోషించారు.ప్రాజెక్టుల నిర్మాణానికి భూసేకరణ చేయడంలో సక్సెస్ అయ్యారు.

నా జీవితం దేశానికి అంకితం

-అరవింద్ కేజ్రీవాల్ ఫస్ట్ రియాక్షన్..

టీ మీడియా, మార్చి 22,ఢిల్లీ :లిక్కర్ స్కాం కేసులో గురువారం రాత్రి సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ని ఈడీ అరెస్ట్ చేసిన విషయం విదితమే. ఈ క్రమంలో ఆయన్ని శుక్రవారం రోస్ అవెన్యూ కోర్టుకు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కేజ్రీవాల్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన మాట్లాడుతూ.. "నేను జైలులో ఉన్న బయట ఉన్న నా జీవితం దేశానికి అంకితం" అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆప్ చీఫ్ కేజ్రీవాల్ ఢిల్లీ మద్యం పాలసీ కేసులో "కీలక కుట్రదారు" అని ఆరోపిస్తూ ఈడీ 10 రోజుల రిమాండ్‌ను కోరింది. తనను అరెస్టు చేయకుండా మధ్యంతర రక్షణ కల్పించాలంటూ కేజ్రీ వేసిన పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించిన కొద్దిసేపటికే ఆయన్ని అరెస్టు చేశారు. పంజాబ్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సౌత్ గ్రూపునకు చెందిన కొందరు నిందితుల నుంచి కేజ్రీవాల్ రూ.100 కోట్లు డిమాండ్ చేశారని ఈడీ తరఫు అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు రూస్ అవెన్యూ కోర్టుకు తెలిపారు. కాగా కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేస్తారనే ప్రచారం మొదటి నుంచీ జరిగింది. అందరూ అనుకున్నట్లుగానే ఆయన్ను అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అంతకంటే ముందు.. శాంతిభద్రత సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు కేజ్రీవాల్ ఇంటి వద్ద, ఈడీ కార్యాలయం వద్ద కేంద్ర భద్రతా బలగాలను భారీగా మోహరించారు.

నివాసిత భవనం లక్ష్యంగా

ఇజ్రాయిల్ వైమానిక దాడి

- 11 మంది మృతి

టీ మీడియా, మార్చి 22, గాజా : గాజాపై ఇజ్రాయిల్ దాడులు కొనసాగుతున్నాయి. గురువారం అర్ధరాత్రి గాజా నగరంలోని వాయువ్య ప్రాంతంలోని ఓ నివాస భవనం లక్ష్యంగా ఇజ్రాయిల్ వైమానిక దాడులు చేపట్టింది. ఈ దాడుల్లో 11 మంది మరణించినట్లు అధికారులు శుక్రవారం తెలిపారు. అల్-షిఫాపై ఇజ్రాయిల్ చేపడుతున్న అమానుష దాడి ఐదోరోజుకి చేరుకుంది. ఆస్పత్రి నుండి రోగులను తరలించడం ఇబ్బందికరంగా మారిందని అధికారులు తెలిపారు. వందలాది రోగులు, వైద్యసిబ్బందిని ఆస్పత్రిని వదిలి వెళ్లాల్సిందిగా ఇజ్రాయిల్ సైన్యం ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. అల్-షిఫా ఆస్పత్రి లోపలికి వెళ్లడం కష్టతరంగా ఉందని సివిల్ డిఫెన్స్ సిబ్బంది ప్రకటించింది. ఇప్పటికీ పరిస్థితి ఆందోళనకరంగానే ఉందని పేర్కొంది. పలువురు శిథిలాల కింద చిక్కుకుని ఉన్నారని అన్నారు

వింతగా ప్రవర్తిస్తున్న టెన్త్ క్లాసులు అమ్మాయిలు

-కౌన్సిలింగ్‌లో గంజాయికి అడిక్ట్ అయినట్లు గుర్తింపు

టీ మీడియా, మార్చి 22,జగిత్యాల:దిగ్భ్రాంతికర ఘటన ఇది. స్కూళ్లు, కాలేజీలకు వెళ్లే మీ పిల్లల్ని జాగ్రత్తగా గమనిస్తూ ఉండండి. లేదంటే.. దుర్మార్గుల కుటిల పన్నాగాలకు వారు బలయ్యే అవకాశం ఉంది. జగిత్యాల జిల్లాలో అలాంటి ఘటనే వెలుగుచూసింది. ఓ టెన్త్ క్లాస్ అమ్మాయి రోజూ వింతగా ప్రవర్తిస్తుంది. ఏదో మత్తులో ఉన్నట్లు తూలుతుంది. గమనించిన కుటుంబసభ్యులు అడిగితే.. ఏం లేదు అంతా నార్మలే అని చెబుతుంది. అనుమానం రావడంతో.. పేరెంట్స్%్లా% చైల్డ్ వెల్ఫేర్ కమిటీని ఆశ్రయించారు. వారు అమ్మాయికి కౌన్సిలింగ్ ఇస్తుండగా.. మైండ్ బ్లాంక్ అయ్యే విషయాలు వెలుగుచూశాయి.జగిత్యాలలోని ఓ గవర్నమెంట్ స్కూల్లో బాలిక టెన్త్ క్లాస్ చదువుతోంది. ఆ బాలికను ట్రాప్ చేసిన ఓ గ్యాంగ్.. ఆమెకు గంజాయిని అలవాటు చేసారు. తొలుత గంజాయి చాక్లెట్లు అలవాటు చేశారు. అప్పటి నుంచి బాలిక ప్రవర్తనలో మార్పు మొదలైంది. ఆ తర్వాత ఆమెకు డ్రగ్స్ ఇవ్వడం కూడా స్టార్ట్ చేశారు. అనంతరం ఆ అమ్మాయికి గంజాయి ఆశచూపి.. రేవ్ పార్టీలకు, వ్యభిచారానికి తరలిస్తున్నారు. బాలికకు కౌన్సిలింగ్ ఇస్తుండగా.. ఈ విషయాలు తెలిశాయి. దీంతో తనను హోమ్ స్వధార్‌కు తరలించారు. బాధితురాలి నుంచి వివరాలు సేకరించిన చైల్డ్ వెల్ఫేర్ కమిటీ అధికారులు ఇన్వెస్టిగేషన్ చేయగా.. అదే పాఠశాల్లో దాదాపు 15 మంది బాలికలు గంజాయికి అడిక్ట్ అయినట్లు గుర్తించారు. వారిని ట్రాప్ చేసి గంజాయికి బానిసలు చేసినట్లు గుర్తించారు. ఆ తర్వాత వారిని రేవ్ పార్టీలకు తీసుకెళ్లడం, వ్యభిచారం చేయించినట్లు వివరాలు సేకరించారు. రేవ్ పార్టీకి వచ్చే ప్రతి అమ్మాయికి గంజాయితో పాటు రూ.30 వేలు ఇస్తామని ఆశ చూపి వారిని.. హైదరాబాద్ శివారులో రేవ్ పార్టీలకు, వ్యభిచారానికి తరలించినట్లు గుర్తించారు.బాలికలు చాలా వరకు పేద కుటుంబాలకు చెందినవారే. వారు ఇటీవల ప్రత్యేక తరగతుల పేరుతో వెళ్లి.. రెండ్రోజుల తర్వాత తిరిగిరావడంతో అనుమానం వచ్చి పేరెంట్స్ ఆరా తీయగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ప్రజంట్ పోలీసులు ఈ కేసును ఇన్వెస్టిగేషన్ చేస్తున్నారు. త్వరలో నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో కూడా కేసును టేకప్ చేసే అవకాశాలు ఉన్నాయి.

పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా గడ్డం వివేక్ వెంకటస్వామి తనయుడు వంశీకృష్ణ

టీ మీడియా, మార్చి 22, రామకృష్ణాపూర్ : క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ పట్టణంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ తరపున గడ్డం వివేక్ వెంకటస్వామి తనయుడు గడ్డం వంశీ కృష్ణ కు పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా సీటు కేటాయించిన సందర్భంగా గడ్డం వివేక్ వెంకటస్వామి స్వర్గీయ కాక వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలవేసి, క్యాండిల్స్ వెలిగించి నివాళులు అర్పించి, మిఠాయిలు ఒక్కొక్కరు తినిపించుకుంటూ, బాణసంచాలు కాల్చి క్యాతనపల్లి మున్సిపాలిటీలో సంబరాలు చేసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు పల్లె రాజు మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుర చైర్మన్,వైస్ చైర్మన్ జంగం కళ,విద్యాసాగర్ రెడ్డి, టి పి సి సి కార్యదర్శి పిన్నంటి రఘునాథ్ రెడ్డి,గోపతి రాజయ్య, దికొండ శ్యామ్ గౌడ్,నీలం శ్రీనివాస్ గౌడ్,వోడ్నాల శ్రీనివాస్,అబ్దుల్ అజీజ్,మహంకాళి శ్రీనివాస్, కౌన్సిలర్ పుల్లూరి సుధాకర్,కలిగిరి కనకరాజు,సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్ళు తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధం అవ్వండి- దయానంద్

టీ మీడియా, మార్చి 22, వనపర్తి బ్యూరో : వనపర్తి పట్టణంలో వనపర్తి నియోజకవర్గ కాంటెస్టడ్ ఎమ్మెల్యే దయానంద్ మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్ వచ్చిన సంగతి అందరికి తెలిసిన అంశంమే ఎన్నికలకు తగిన నియమ నిబంధనలు అధికారులు తెలియజేస్తున్నారు. ఈ ఎన్నికలలో విద్యావంతులు, సోషలిస్టులు, మేధావులు, విద్యావేతలు, విద్యార్థులు, ప్రజాస్వామ్య వాదులు, యువకులు రకరకాల సెక్టార్స్ లో సెటిల్ అయిన వారు ప్రాంతం కోసం ప్రాంతాభివృద్ధి కోసం పాటు పడుతున్న ప్రతి ఒక్కరు భారత రాజ్యాంగం ఇచ్చినట్టు వంటి హక్కులలో రాజకీయ హక్కు చాలా ముఖ్యం, ఈ హక్కులను భారతీయ పౌరులు వినియోగించు కోవాలి. ఈ సారి జరిగే పార్లమెంట్ ఎన్నికల కోసం పోటీ చేసే ఎంపీ అభ్యర్థులకు స్వతంత్ర్య ఎమ్మెల్యే అభ్యర్థులు మద్దతుగా నిలబడతాం అన్నారు. త్వరలో కాంటెస్టడ్ స్వతంత్ర ఎమ్మెల్యే ల కమిటీ మీటింగ్ ఏర్పాటు చేసి అందరి ఆలోచన తో పాటు సలహాలు తీసుకొనిభవిష్యత్ కార్యచరణ కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు.

విస్తృత స్థాయి సమావేశానికి ప్రతి బూతు నుండి అత్యధిక సంఖ్యలో హాజరు కావాలి

- బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ

టీ మీడియా, మార్చి 22, వనపర్తి బ్యూరో : మార్చి 24 ఆదివారం రోజు జిల్లా కేంద్రంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్స్ లో నిర్వహించిన వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గం సమావేశపు సన్నాహక సమావేశం మండల అధ్యక్షులు సంద వెంకటేష్ అధ్యక్షతన జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు డి నారాయణ మాట్లాడుతూ మేడే 13న జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో నాగర్కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ అభ్యర్థి గెలుపుకై ప్రతి బూత్ స్థాయి కార్యకర్త అహర్నిశలు శ్రమించాల్సిన అవసరం ఉందని అందులో భాగంగా ఆదివారం రోజు జరిగే అసెంబ్లీ స్థాయి విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశానికి అభ్యర్థి భరత్ ప్రసాద్ హాజరు కానున్నారని ప్రతిబోధ నుండి పదిమంది కార్యకర్తలు తప్పకుండా హాజరుకావాలని రాబోయే ఎన్నికలకు పార్టీ పరంగా అనుసరించి అనుసరించాల్సిన విహాలు ప్రణాళికలు రూపకల్పన రూపకల్పనకై సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి ఒక్కరూ హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు ఈ సమావేశంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మండల ఇంచార్జ్ ఆర్ వెంకటేశ్వర్ రెడ్డ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీల సమస్యలు తెలుసుకుంటున్న ఎస్. రాజు

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు

టీ మీడియా, మార్చి 22, వనపర్తి బ్యూరో : ఆత్మకూరు మండలం మోట్లంపల్లి గ్రామంలో ఉపాధి కూలీల సమస్యలు తెలుసుకుంటున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు. ఎస్ రాజు ఈ సందర్భంగా ఆఫయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన పది సంవత్సరాలలో ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని ప్రతి సంవత్సరం కూడా బడ్జెట్లో తక్కువ నిధులు కేటాయిస్తూ ఈ చట్టాన్ని ఎత్తివేసేటందుకు కుట్టలు చేస్తుందని విమర్శించారు మండలంలో ఉపాధి కూలీలకు ఒక జాబ్ కార్డు లో ఉన్న కుటుంబం మొత్తానికి వందరోజుల పని చేస్తున్నారని ఈ పద్ధతిలో కూలి కుటుంబాలు చాలా నష్టపోతున్నాయని ప్రతి ఒక్కరికి ఒక జాబ్ కార్డు కేటాయించి 200 రోజులు పని కల్పించాలని పని ప్రదేశాలలో టెంట్లు మెడికల్ కిట్లు సప్లై చేయాలని కూలీలకు రోజుకు 800 కూలి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మోట్లంపల్లి ఉపాధి కూలీలు 120 మంది పాల్గొన్నారు.

ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

- రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాసులు

టీ మీడియా, మార్చి 22 గోదావరిఖని: రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ప్రజలు ధైర్యంగా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, శుక్రవారం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ తెలిపారు . పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామని సిపి అన్నారు. పట్టణ కేంద్రంలో ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా వారిలో నమ్మకం, భరోసా, భద్రత కలిగేలా గోదావరిఖనికి వచ్చిన సిఆర్పిఎఫ్ బలగాలతో గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి గాంధీ చౌక్ మీదుగా లక్ష్మీ నగర్, రమేష్ నగర్, తిలక్ నగర్, పరుశురాం నగర్, నుండి జవహర్లాల్ నెహ్రూ స్టేడియం వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎవరైనా అల్లర్లు సృష్టించాలని చూస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిపి హెచ్చరించారు. పార్లమెంట్ ఎన్నికలలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా పారదర్శకంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సిపి తెలిపారు. జిల్లాలో అక్రమంగా డబ్బు, మద్యం ఇతర విలువైన వస్తువులు అక్రమ రవాణా అరికట్టేందుకు చెక్పోస్ట్ వద్ద జిల్లా పరిధిలో ఆకస్మికంగా పకడ్బందీగా నాకాబంది వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని సిపి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి చేతన, అసిస్టెంట్ కమాండెంట్ పరమానంద్, గోదావరిఖని ఏసిపి ఎం రమేష్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్లు ఇంద్రసేనారెడ్డి, రవీందర్ గోదావరిఖని టూ టౌన్ ఇన్స్పెక్టర్ రవీందర్, లింగమూర్తి,ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది,కేంద్ర బలగాల, సిబ్బంది పాల్గొన్నారు.

రెండు పాఠశాలకు షోకాస్ నోటీసులు

టీ మీడియా, మార్చి 22, గోదావరిఖని : గోదావరిఖని పట్టణంలోని స్థానిక కళ్యాణ్ నగర్ లోని వర్షిణి ప్రైమరీ పాఠశాల, ఎల్బీనగర్ లోని ఇండో అమెరికన్ పాఠశాలలకు షోకాస్ నోటీసులు జారీ అయ్యాయి. జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు జారీచేసిన షోకాస్ నోటీసులు మండల విద్యాధికారి సంపత్ రావు ఆధ్వర్యంలో ఆయా పాఠశాలకు షోకాస్ నోటీసులు అందజేశారు. విద్యార్థుల పట్ల వ్యవహరించిన తీరుపై... విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం విద్యార్థుల పట్ల వ్యవహరించిన తీరు, కొట్టిన తదితర విషయాలపై వివరణకు స్పందించిన విద్యాశాఖ వెంటనే నోటీసులు జారీ చేశారు. ఈ మేరకు ఆయా పాఠశాలల యాజమాన్యాలు మూడు రోజుల లోపు విద్యార్థులపై పాల్పడ్డ దాడి విషయంపై వివరణ ఇవ్వాలని పేర్కొన్నారు.



PROCEEDINGS OF THE DISTRICT EDUCATIONAL OFFICER(FAC) :: PEDDAPALLI

Proc.No.No. 2074 /A7/2024 Date: 3 /03/2024

Sub:- **SCHOOL EDUCATION** – Private Schools – Violation of Rules by the Management of Indo American School, Godavarikhani, Ramagundam Mandal, Peddapalli District -**Show cause notice** - Issued – Reg.

Ref:- 1 Report of the Mandal Educational Officer, Ramagundam 21-03-2024

--<>--

The attention of the Secretary/Correspondent, Indo American, School Godavarikhani, Ramagundam Mandal, Peddapalli District is invited to the reference read above, wherein the Mandal Educational Officer, Ramagundam has submitted a report stating that, the Teacher of Indo American, School Godavarikhani, Ramagundam Mandal, Peddapalli District has beaten 3rd class student Kum Melaka Puneeth with stick badly on 21-03-2024 which is against the Rules in vogue by the Departmental authorities.

Hence, the Secretary/Correspondent, Indo American, School Godavarikheri, Ramagundam Mandal, Peddapalli District is hereby instructed to submit the their explanation beating 3rd class student Kum Melaka Puneeth with stick badly within (03) days to the undersigned failing which it will be construed that there is no explanation to offer from him/her to submit and the school will be seized without any further notice, as the school management has violated the Departmental Norms.

The receipt of these proceedings shall be acknowledged.

Sd/- D Madhavi
District Educational Officer(FAC),
Peddapalli

To
The Secretary/Correspondent, Indo American School, Godavarikhani, Ramagundam Mandal, Peddapalli District (Through HFO concerned)
Copy to the Mandal Educational Officer, Ramagundam to serve the notice.
Copy submitted to the District Collector for favour of information.

మేయర్ విజయలక్ష్మికి కాంగ్రెస్ గాలం

- పార్టీలోకి ఆహ్వానించిన దీపాదాస్ మున్షి

టీ మీడియా, మార్చి 22,హైదరాబాద్: ఎన్నికలలో హైదరాబాద్ లో ఖాతా తెరవని కాంగ్రెస్ లోక్ సభ ఎన్నికలలో ఎలాగైనా పట్టు సాధించాలని చూస్తున్నది.. ఇప్పటికే బిఆర్ఎస్ ఎమ్మెల్య దానం నాగేందర్ ను లాగేసి అతడిని సికింద్రాబాద్ లోక్ సభ బరిలో నిలిపింది.. తాజాగా జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయ లక్ష్మీతో మంతనాలు ప్రారంబించింది.. కాంగ్రెస్ ఇంచార్జి దీపాదాస్ మున్షీ మేయర్ నివాసానికి వెళ్లారు.. ఈ సందర్భంగా కాంగ్రెస్ లోకి రావాలని దీపదాస్ మున్షీ మేయర్ ను ఆహ్వానించారు. అయితే కార్యకర్తలతో చర్చించిన తరువాత నిర్ణయం చెబుతానని, రెండు సార్లు నన్ను గెలిపించిన కార్యకర్తలకు చెప్పకుండా ఎలాంటి నిర్ణయం తీసుకోనని తేల్చి చెప్పారు..వారి అభిప్రాయం మేరకే తన నిర్ణయం ఉంటుందని మున్షికి వివరించారు..

వైసిపి ని వీడి పలు కుటుంబాలు టిడిపిలోకి చేరిక

- తెదేపా కార్యకర్తలకు ఎల్లప్పుడూ తోడుగా, భరోసాగా ఉంటా

- మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

టీ మీడియా, మార్చి 22, మహానంది: మహానంది కి చెందిన చిన్న రంగస్వామి, శ్రీనివాసులు ల ఆధ్వర్యంలో 60 కుటుంబాలు వైసిపిని వీడి తెలుగు దేశం పార్టీలో శుక్రవారం చేరారు. శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరందరిని మాజీ ఎమ్మెల్యే బుడ్డా కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బుడ్డా మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీలో చేరిన వారికి, ఎల్లప్పుడూ అండగా తోడుగా ఉంటానని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉమాదేవి, సురసుర చంద్ర, నాగరాజు, నరసింహం, చాముండి, మాధవి, సావిత్రి, శాంతి, నాగమణి, బండి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి లో పోషణ అభియాన్ కార్యక్రమం

టీ మీడియా, మార్చి 22, రామకృష్ణాపూర్ : క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లోని పోచమ్మ బస్తి అంగన్వాడి సెంటర్ లో పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సూపర్ వైజర్ సరిత మాట్లాడుతూ చిన్న పిల్లలకు మంచి పోషణతో కూడిన ఆహారం ఇవ్వాలని, ప్రతి నెల అంగన్వాడి సెంటర్ లో పిల్లల పెరుగుదల తప్పనిసరిగా చూపించుకోవాలని తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ శారద,ఆశ వర్కర్ జ్యోతి, ఆయా లావణ్య, పిల్లలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన మానాల

టీ మీడియా, మార్చి 22,నిజామాబాద్: రాష్ట్ర కోపరటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ గా నియమించినందుకు ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ రాష్ట్ర ఇంఛార్జి దీప్ దాస్ మున్షీని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మానాల మోహన్ రెడ్డి కలిసి కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ లో రాష్ట్ర కోపర టివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పజెప్పినందుకు మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ మంత్రి బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు వేణు రాజ్, నిఖిల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మునిసిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ల రాజీనామాలు ఆమోదం

టీ మీడియా, మార్చి 22, వనపర్తి బ్యూరో : వనపర్తి మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ ల రాజీనామాలను జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవార్ ఆమోదించారు. ఈనెల 19న మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ గట్టు యాదవ్ తో పాటు వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ లు సంబంధిత పాలకవర్గ కౌన్సిలర్లతో కలిసి కమిషనర్ పూర్ణచందర్ కు రాజీనామ పత్రాలు అందజేశారు. ఈ మేరకు పూర్ణచందర్ వారి రాజీనామా పత్రాలను జిల్లా కలెక్టర్ కు నివేదించగా కలెక్టర్ వారి రాజీనామాలను శుక్రవారం ఆమోదించారు.

ఇంటర్‌పోల్ నుంచి రాష్ట్ర పోలీసులకు సమాచారం..

-కంపెనీలో చెక్ చేయగా పదేళ్ల గుట్టురట్టు.

టీ మీడియా, మార్చి 22,హైదరాబాద్: సమయం.. శుక్రవారం ఉదయం.. స్థలం.. హైదరాబాద్ బొల్లారం.. కంపెనీ.. పి ఎస్ఎన్ మెడికేర్ యాక్షన్.. డ్రగ్ కంట్రోల్ అధికారుల దాడులు కట్ చేస్తే.. పదేళ్ల గుట్టురట్టు. ఏం జరిగింది? దాడుల్లో ఏం తేలిందని చూస్తే నగరంలో ఏళ్లుగా పాతుకుపోయిన కంపెనీ డ్రగ్ గుట్టు బయటపడింది. అది నిషేధిత జాబితాలో ఉన్నట్లు తెలుసు. వాడకం, తయారీ, ఎగుమతికి అనుమతి లేదని తెలుసు. మోతాదు మించితే ప్రాణానికే ప్రమాదం అనీ తెలుసు. అయినా గుట్టుచప్పుడు కాకుండా తయారీ చేస్తూ విదేశాలకు ఎగుమతి చేస్తోంది కంపనీ. ఇంటర్‌పోల్ ఇచ్చిన సమాచారంతో చెక్ పెట్టారు డ్రగ్ కంట్రోల్ అధికారులు.. నషేధిత డ్రగ్ తయారు చేస్తు పి ఎస్ఎన్మెడికేర్ పదేళ్లుగా హైదరాబాద్ నుంచి యూరోపియన్ కంట్రీస్‌కు ఎగుమతి చేస్తున్నట్లు డ్రగ్ కంట్రోల్ అధికారుల దాడుల్లో బయటపడింది. ఏకంగా 90కిలోల మెఫిడ్రిన్ డ్రగ్స్ సీజ్ చేశారు. మార్కెట్లో దీని విలువ తొమ్మిది కోట్ల రూపాయలుగా అంచనా వేస్తున్నారు.ఐడీఏ బొల్లారంలో ఉన్న పి ఎస్ఎన్ మెడికేర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో డ్రగ్ కంట్రోల్ అధికారులు నిర్వహించిన తనిఖీల్లో భయంకర విషయాలు వెలుగుచూశాయి. కొన్నేళ్లుగా సంస్థ నుంచి విదేశాలకు భారీ మొత్తంలో డ్రగ్స్ ఎగుమతి అవుతున్నట్లు తేల్చారు. విదేశాల్లో భారీ డిమాండ్ ఉన్న మెఫిడ్రిన్

ప్రతి వాహనాన్ని నిశితంగా పరిశీలించండి

- సీఐ శివకుమార్ రెడ్డి

టీ మీడియా, మార్చి 22, మహానంది: ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రతీ వాహనాన్ని నిశితంగా పరిశీలించాలని నంద్యాల రూరల్ సీఐ శివకుమార్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామ పరిధిలోని ఆంజనేయపురం చెక్ పోస్ట్ వద్ద ముమ్మరంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎన్నికల కోడ్, రాబోయే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని, డబ్బు, మద్యం అక్రమ రవాణా జరుగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నమన్నారు. అనుమానం ఉన్న ప్రతి వాహనాన్ని పూర్తి స్థాయిలో తనిఖీలు చేస్తున్నామని, వాహనాల్లో అక్రమంగా ఏవైనా తరలిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం వాహనాలను తనిఖీ చేసి, పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మహానంది ఎస్ఐ నాగేంద్రప్రసాద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

హిందూ జాగరణ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో పాదయాత్ర

టీ మీడియా, మార్చి 22, పటాన్చెరు : పటాన్చెరు నియోజకవర్గంలోని జిన్నారం మండలంలో అయోధ్య రామాలయ యాదిలో రెండవ నెల గడుస్తున్న సందర్భంగా హిందూ జాగరణ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. మండల హిందూ జాగరణ సమితి అధ్యక్షుడు ఆనంద్ ఆధ్వర్యంలో జిన్నారం నుండి కొడకంచి ఆదినారాయణ స్వామి ఆలయం వరకు పాదయాత్ర నిర్వహించారు. భజనలు,శ్రీరాముని కీర్తనలతో పాదయాత్ర కొనసాగింది. అనంతరం ఆదినారాయణ స్వామికి ప్రత్యేక పూజలను చేశారు. హిందువులను జాగరణ చేసి ధర్మం వైపు నడపడానికే ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు మండల హిందూ జాగరణ సమితి అధ్యక్షుడు ఆనంద్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సమితి నాయకులు రవి, మండల ప్రధాన కార్యదర్శి టెంట్ శ్రీనివాస్,ఉపాధ్యక్షులు బ్రాహ్మోందర్, నాయకులు ప్రతాప్ రెడ్డి,రాజిరెడ్డి రామ్మూర్తి,వినోద్ రెడ్డి, అశోక్,తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు యువనేత ఆర్థిక సాయం

టీ మీడియా, మార్చి 22, బొల్లారం : బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని జ్యోతి నగర్'లో నివాసముండే శ్రీకాకులం వాసి నాగరాజు గారు అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ యువత నాయకులు వి.ప్రవీణ్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కష్టకాలంలో అండగా నిలిచిన యువ నేతకు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు శేఖర్, శ్రీను కిరణ్ ప్రవీణ్, గున్న రావు, రామారావు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

బెల్ట్ షాప్ లపై పోలీసుల దాడి

టీ మీడియా, మార్చి 22, రేవల్లి : ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో రేవల్లి మండలంలోని కేశంపేట్ గ్రామంలో బెల్ట్ షాపులో మద్యం విక్రయిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించి అక్రమంగా మద్యం అమ్ముతున్న ఎండి మహిముద్, ఎండి నిజాముద్దీన్ షాపుల పైన పోలీసులు దాడి చేసి రెండు షాపులో కలిపి మొత్తం 24 లీటర్ల మద్యం బాటిల్స్ సీజ్ చేశారు. వాటి విలువ సుమారు 23 వేల రూపాయలు ఉంటుందన్నారు. వీరిద్దరిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తిరుపతిరెడ్డి తెలిపారు.

ఆర్ ఎస్ పి ని అధిక మెజారిటీతో గెలిపిస్తాం

- బిఆర్ఎస్ నాయకులు మిద్దె శ్రీరాములు

టీ మీడియా, మార్చి 22, రేవల్లి : నాగర్ కర్నూల్ పార్లమెంటు టికెట్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు కేటాయించిన సందర్భంగా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు, రాష్ట్ర మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కి రేవల్లి మండల బిఆర్ఎస్ నాయకులు మిద్దె శ్రీరాములు శుక్రవారం ఒక ప్రకటనలో ధన్యవాదములు తెలిపారు. తెలంగాణలో విద్యావేత్త బహుజన ఉద్యమకారుడు, ముందు చూపగల డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ను నాగర్ కర్నూల్ పార్లమెంటు నుండి అధిక మెజారిటీతో గెలిపించవలసిన అవసరం ప్రతి దళిత బహుజనులకు అవసరం. ఎవరు పోటీలో ఉన్న ప్రవీణ్ కుమార్ గెలుపును అడ్డుకోలేరు. రాష్ట్రంలో కేసీఆర్ మాత్రమే దళితుల బహుజనుల కోసం ఎవరు ఊహించని విధంగా సంక్షేమ పథకాలు అందించారు అందించారన్నారు. అందుకు అధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల పని వేళలు మార్పు చేయాలి

టీ మీడియా, మార్చి 22, గోదావరిఖని: సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల పని వేళలు మార్పు చేయాలని, శుక్రవారం ప్రకటనలో పిఎస్ సి డబ్ల్యూ యు, ఐ ఎఫ్ టి యు నాయకులు తోకల రమేష్ డిమాండ్ చేశారు. ప్రతి సంవత్సరం అన్ని కార్మిక సంఘాల విజ్ఞప్తి మేరకు సింగరేణి యాజమాన్యం ప్రతి వేసవికాలంలో పని వేళలు మార్చుతూ వస్తున్నారని అన్నారు. ఈ సంవత్సరం కూడా పనివేళలో వెంటనే పని వేళలో మార్పు చేయాలని కాంట్రాక్ట్ కార్మికులు అనారోగ్య బారిన పడకుండా తగు చర్యలు తీసుకోవలసిన అవసరం యజమాన్యంపై ఉన్నదని తెలిపారు. కాంట్రాక్ట్ కార్మికులకు కనీసం త్రాగునీరు కూడా అందించలేని దుస్థితిలో సింగరేణి యాజమాన్యం ఉన్నదని ఆరోపించారు. కాంట్రాక్ట్ కార్మికులు వడదెబ్బ బారిన పడకుండా సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరికీ త్రాగునీటి సౌకర్యం, కల్పించి మజ్జిగ ప్యాకెట్లు ఇవ్వాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్స్, టవల్స్ తదితర సౌకర్యాలు కల్పించాలని, ఐ ఎఫ్ టి యు అనుబంధ ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.

మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా డైరెక్టర్ గా శ్రీనివాస్

- చిట్ల శ్రీనివాస్ ఏకగ్రీవ ఎన్నిక

టీ మీడియా, మార్చి 22, ఓదెల : పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికల్లో ఓదెల మండలంలోని గూడెం గ్రామానికి చెందిన చిట్ల శ్రీనివాస్ ముదిరాజ్ సంఘం డైరెక్టర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు ఈ సందర్భంగా చిట్ల శ్రీనివాస్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. నాకు ఈ అవకాశం కల్పించిన జిల్లా అధ్యక్షులు కొలిపాక నరసయ్య మరియు కొలిపాక శ్రీనివాస్ కు నా తోటి సహచర్లకు ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు అదేవిధంగా ముదిరాజ్ సంఘాల అభివృద్ధి కోసం తప్పకుండా నా వంతు నేను కృషి చేస్తానని వారికి ఎలాంటి సమస్య వచ్చిన వెన్నంటి ఉండి సమస్య పరిష్కరించే దిశకు తీసుకు వెళ్తానని ప్రతి సంఘ సభ్యులకు సహకరిస్తూ చేదోడు వాదోడుగా ఉంటూ ప్రతి విషయాన్ని జిల్లా స్థాయి అధ్యక్షుల వారి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించే విధంగా కృషి చేస్తానని చిట్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గట్టు శ్రీనివాస్. ఇరవేన రాజు. అంకం శివకుమార్. పిట్టల అంజయ్య. రేగుల తిరుపతి. మంద కొమురయ్య. కనుకుంట్ల సాయిలు. రాయిళ్ల రాజేశం. జక్కుల రాకేష్. రాజయ్య. తదితరులు పాల్గొన్నారు.

గడ్డం వంశిని పార్లమెంట్ అభ్యర్థిగా నియామకం

- కాంగ్రెస్ పార్టీ నాయకుల స్వీట్లు పంపిణీ

టీ మీడియా, మార్చి 22, ఓదెల : పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలం కేంద్రంలో పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థిగా గడ్డం వంశీ ని నియమించినందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో స్వీట్ల పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా వంశీని ప్రకటించిన సోనియా గాంధీ,కి రాహుల్ గాంధీ,కి సీఎం రేవంత్ రెడ్డి కి మంత్రి శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు కి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దిరెడ్డి భగవాన్ రెడ్డి గాజుల శివశంకర్ గడ్డం బాన్సి గట్టు సమ్మయ్య అలుగువెల్లి రవీందర్ ఉప్పుల సదయ్య పలకల కరుణాకర్ రెడ్డి అలిగివేల్లి రవీందర్ రెడ్డి అలిగి వెల్లి తిరుపతిరెడ్డి ఉరుగొండ వెంకటి ఉరుగొండ సదయ్య తీర్థాల రాజారామ్ తదితరులు పాల్గొన్నారు

జిన్నారంలో బీజేపీ కార్యకర్తల ముఖ్య సమావేశం

- హాజరైన మెదక్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావు

టీ మీడియా, మార్చి 22, జిన్నారం : జిన్నారం మండలం కేంద్రంలోని ఎస్ఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన బీజేపీ కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ మెదక్ జిల్లా పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావ్ హాజరై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. కేంద్రంలోని నరేంద్రమోదీ చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. మోడీ గరీబోళ్ల కోసం పోరాటం చేస్తూ,ప్రతి గ్రామానికి సంక్షేమ పథకాలు అందించారని అన్నారు. గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల కింద సీసీ రోడ్ల నిర్మాణం, వైకుంఠధామాల ఏర్పాటు, గ్రామపంచాయతీ నిధులు, చెట్లు పెంచి వాటికి ట్రిగార్డులు ఏర్పాటు చేయడం,కరోనా సమయంలో ప్రతి ఇంటికి ఐదు కేజీల ఉచిత బియ్యాన్ని ఇవ్వడం వంటి కార్యక్రమాలు ఎన్నో చేశారని గుర్తు చేశారు. ఆర్టికల్ 37 రద్దు చేసే జమ్ము కాశ్మీర్ ను భారత్ లో కలిపిన ఘనతం నరేంద్ర మోడీ దేనని అన్నారు. ఎన్నో ఏళ్ల నుంచి కల రామ మందిర్ నిర్మాణాన్ని సకాలంలో పూర్తిచేశాడని తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం కోసం కృషి చేసిన కార్యకర్తలను అభినందించారు.ఈ సందర్భంగ మండల అధ్యక్షులు జగన్ మాట్లాడుతూ... వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ నుంచి పోటీ చేసే అభ్యర్థి రఘునందన్ రావు ను భారీ మెజార్టీతో గెలిపించుకొనేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఎడ్ల రమేష్, అదెలి రవీందర్ నర్సింగరావు, ప్రతాపరెడ్డి, శ్రీనివాస్ గుప్తా కొప్పూరు సంగమేశ్వర్ రాజిరెడ్డి, ఉదయ్,మాదూరిరి రాజు,రమేష్,సీత రాజు, రాజు గౌడ్,శంకర్, కమ్మరి కృష్ణ వెంకటేష్,సుధాకర్,ఎల్లేష్ యాదవ్, భవాని శ్రీనివాస్, నక్కర్తి పద్మారావ్, ప్రసాద్, అశోక్, లడ్డు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఇండియా కూటమిలోనే సీపీఐ.. తెలంగాణలో ఒక్క ఎంపీ సీటూ ఇవ్వని కాంగ్రెస్

- సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ

టీ మీడియా, మార్చి 22, హైదరాబాద్: కాంగ్రెస్ నాయకత్వంపై సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇండియా కూటమిలో సీపీఐ భాగంగానే ఉందని.. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో కలిసి పనిచేశామని గుర్తుచేశాయి. అయినప్పటికీ లోక్‌సభ ఎన్నికల్లో పొత్తులో భాగంగా తెలంగాణలో తమకు ఒక్క ఎంపీ సీటుకూడా ఇచ్చేందుకు ఆ పార్టీ సిద్ధంగా లేదని విమర్శించారు. పార్టీ ఫిరాయించిన వారికి కాంగ్రెస్ ఎంపీ టికెట్లు ఇస్తున్నదని మండిపడ్డారు. కాంగ్రెస్ అధిష్ఠానం తీరు ఆశ్చర్యం కలిగిస్తున్నదని చెప్పారు.కాంగ్రెస్ పార్టీ కలిసి వచ్చేవారిని కూడా కలుపుకుపోవడం లేదని పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు విమర్శించారు. తాము కాంగ్రెస్ పార్టీని ఎంపీ సీట్లు అడుగుతున్నామని, పోటీ చేయాలనుకుంటున్న సీట్ల వివరాలు కూడా వారికి ఇచ్చామని చెప్పారు. రానున్న ఎంపీ ఎన్నికల్లో బీజేపీకి 400 సీట్లు దాటాయంటే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని బతకనియ్యరని తెలిపారు. ఇండియా కూటమిలో ఉండటంతోనే ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ అరెస్టు చేశారన్నారు.

మహానంది క్షేత్రంలో నేడు ఘనంగా 16 రోజుల పండుగ..

టీ మీడియా, మార్చి 22, మహానంది: మహానంది పుణ్యక్షేత్రంలో శనివారం వైభవంగా 16 రోజుల పండుగ నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి, వేద పండితులు రవిశంకర్ అవధాని తెలిపారు. ఈ సందర్భంగా వేద పండితులు రవిశంకర్ అవధాని మాట్లాడుతూ.. శివరాత్రి పర్వదినం ముగించుకుని 16 రోజుల పండుగ రోజు, మహానంది క్షేత్రంలో కళ్యాణోత్సవ దీక్ష విరమణ, అంకుర విసర్జన, రథాంగ దేవతల ఉద్వాసన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. శనివారం మధ్యాహ్నం 12 గంటల నుండి ఈ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహిస్తున్నందున, భక్తులు ఎక్కువ సంఖ్యలో ఈ పూజా కార్యక్రమంలో పాల్గొని, స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ సంవత్సరం నవధాన్యాల అంకురాలకు మొలకలు బాగా వచ్చాయని, రాష్ట్రంలో పాడిపంటలు సమృద్ధిగా ఉంటాయని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉంటారని తెలిపారు.

ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన పోలీసులు

టీ మీడియా, మార్చి 22, గోదావరిఖని : రామగుండం పోలీస్ కమిషనరేట్,పరిధిలోని గోదావరిఖని సబ్ డివిజ నల్ పోలీసులు,1టౌన్ పోలీస్ స్టేషన్ గోదావరి ఖనిలో పార్లమెంట్ సాధా రణ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.పోలీస్ కమిషనర్ ఎం.శ్రీని వాస్ ఖవాతు ప్రారంభిం చారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి డా" చేతన, గోదావరిఖని ఏసిపి ఎం రమేష్,సిఐ ఇంద్రసేనారెడ్డి, సిఆర్పిఎఫ్,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్ల విస్తరణ,మంచినీటి, నిరంతర విద్యుత్ సరఫరా బాధ్యత కాంగ్రెస్దే

- జిల్లా అధ్యక్షులు డి. నారాయణ - రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్

టీ మీడియా, మార్చి 22, వనపర్తి బ్యూరో : బీజేపీ ఆధ్వర్యంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్ అధ్యక్షతన వనపర్తి పట్టణ అభివృద్ధి పై లక్ష్మి కృష్ణ గార్డెన్స్ లో ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది. బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్ మాట్లాడుతూ వనపర్తి పట్టణ అభివృద్ధి పై కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదని బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన రోడ్ల విస్తరణ పనులు తప్ప కాంగ్రెస్ గెలిచిన మూడు నెలల కాలంలో ఒక తట్ట మట్టి కూడా ఎత్తలేదని తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహిస్తున్న డా. చిన్నారెడ్డి వనపర్తి రోడ్ల విస్తరణ తీర్మానం జరిగినప్పుడు ఎమ్మెల్యేగా ఉన్నారని ఆనాటి 210 జీవో ప్రకారం రోడ్ల విస్తరణలో ఇల్లు కోల్పోయిన బాధితులకు పునరావాసం నష్టపరిహారం చెల్లించాలని, రోడ్ల విస్తరణ పై ఆర్ అండ్ బిఈఈ దానయ్యను సంప్రదించగా ఎలాంటి బడ్జెట్ అలోకేషన్ చేయలేదని తామేమి చేయలేమని చెప్పాడని, పట్టణంలో మూడు రోజులకు ఒకసారి కూడా తాగునీరు రావడంలేదని రానున్న ఎండాకాలం దుష్ట మంచినీటి సరఫరాపై తగిన ప్రణాళికల రూపొందించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా మున్సిపల్ అధికారులు చూడాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో రోజు ఎన్ని గంటల కరెంటు కోతలు విధిస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారని ఇచ్చే కరెంటు కూడా నాణ్యమైన కరెంటు లేక పోవడం వల్ల రైతుల మోటార్లు కాలిపోయి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆరోపించారు. వనపర్తి పట్టణ అభివృద్ధి పై దృష్టి సారించాల్సిన మున్సిపల్ పాలకవర్గం, ఎమ్మెల్యే మెగా రెడ్డి, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి,మరియు ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా. జి. చిన్నారెడ్డి మున్సిపల్ చైర్మన్ లక్ష్యంగా పాలన గాలికొదిలేసి పాలకవర్గాన్ని గోవా కేరళకు శిబిరాలకు తరలిస్తూ వనపర్తి పట్టణ ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని మున్సిపల్ చైర్మన్ పై ఉన్న ధ్యాస పట్టణ ప్రజలపై లేదని విమర్శించారు.

కేజ్రీవాల్ అరెస్ట్.. దేశ ప్రజాస్వామ్య చరిత్రలో మరో చీకటి రోజు : కేసీఆర్

టీ మీడియా, మార్చి 22,హైదరాబాద్ : ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అరెస్టు దేశ ప్రజాస్వామ్య చరిత్రలో మరో చీకటి రోజు అని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. ప్రతిపక్షాన్ని నామరూపాలు లేకుండా చేయాలనే ఏకైక సంకల్పంతో బీజేపీ వ్యవహరిస్తోంది. మొన్న హేమంత్ సోరెన్, నిన్న కవిత, నేడు కేజ్రీవాల్ ఘటనలే నిదర్శనం అని కేసీఆర్ పేర్కొన్నారు. ఈడీ, సీబీఐ, ఐటీ సహా దర్యాప్తు సంస్థలను కేంద్రం పావులుగా వాడుకుంటోందని కేసీఆర్ ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టుగా పరిణమిస్తున్న కేంద్రం చర్యలను బీఆర్ఎస్ తీవ్రంగా ఖండిస్తోంది. కేజ్రీవాల్ అరెస్ట్ రాజకీయ ప్రేరేపితమైన అరెస్ట్. అక్రమ కేసులను వెంటనే వెనక్కి తీసుకొని, అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని కేసీఆర్ డిమాండ్ చేశారు.ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ గారి అరెస్టు దేశ ప్రజాస్వామ్య చరిత్రలో మరో చీకటి రోజు. ప్రతిపక్షాన్ని నామరూపాలు లేకుండా చేయాలనే ఏకైక సంకల్పంతో కేంద్రంలోని అధికార బీజేపీ వ్యవహరిస్తున్నదనిధ్వజమెత్తారు.

ప్రజలు ధైర్యంగా, స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

- ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి - పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్

టీ మీడియా, మార్చి 22, రామగుండం: పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన సందర్భంగా రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్ (ఐజి) శుక్రవారం గోదావరిఖని పట్టణం కేంద్రంలో ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా, ప్రజలు తామ ఓటు హక్కు వినియోగించుకునేలా వారిలో నమ్మకం,భరోసా,భద్రత కలిగేలా గోదావరిఖనికి వచ్చిన సీఆర్పీఎఫ్ బలగాలతో గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి గాంధీ చౌక్ మీదుగా లక్ష్మి నగర్ రమేష్ నగర్,తిలక్ నగర్, పరరామ్ నగర్ నుండి జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లలో ఎలాంటి భయాందోళనకు తావు లేకుండా చేయడంలో భాగంగా స్థానిక పోలీసులు, మరియు సీ ఆర్ పి ఎఫ్ బలగాలు ఫ్లాగ్ మార్చ్ ద్వారా ప్రజలందరికీ ఎన్నికల పట్ల భద్రత, భరోసా కల్పించడానికి ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా సమస్యాత్మక గ్రామాల పై ప్రత్యేక దృష్టి సారించి కమీషనరేట్ పరిధిలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని,ఎవరైనా అల్లర్లు సృష్టించాలని చూస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీపీ హెచ్చరించారు.జిల్లాలో అక్రమంగా డబ్బు, మద్యం,ఇతర విలువైన వస్తువులు అక్రమ రవాణా అరికట్టేందుకు చెక్ పోస్ట్ దగ్గర, జిల్లా పరిధిలో ఆకస్మికంగా పకడ్బందీగా నాఖబంది, వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని సీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్., అసిస్టెంట్ కమాండెంట్ పరమానంద్, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ లు ఇంద్ర సేనా రెడ్డి, రవీందర్, గోదావరిఖని 2 టౌన్ ఇన్స్పెక్టర్ రవీందర్, లింగ మూర్తి,అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు,ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేంద్ర ప్రసాద్,ఎస్ఐ లు, పోలీస్ సిబ్బంది, కేంద్ర బలగాల సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆంజనేయులు డిమాండ్

టీ మీడియా, మార్చి 22, చిన్నంబావి: చిన్నంబావి మండలం లోని దగడపల్లి గ్రామం లో ఉపాధి హామీ పని చేస్తున్న ప్రదేశానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆంజనేయులు డిమాండ్. ఆంజనేయులు,వెళ్లి కూలీలను కలిసి వారి సమస్యలను ఆడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలం,కావడం చేత రైతుల భూముల్లో పనులు లేనందున ప్రత్యేకంగా ప్రతి కూలీ మనిషి కీ వంద రోజుల పని దినాలు కల్పించాలని,రోజు కూలీ ఆరు వందల రూపాయలు ఇవ్వాలని,ఇప్పటికే పని చేసిన వారికి పెండింగ్ లో వున్న ఆరు వారాల కూలీ డబ్బులు చెల్లించాలని,అలాగే ప్లే స్లీప్ లు,ఇవ్వాలని అన్నారు.కూలీల కు మంచి నీటి సౌకర్యం, టెంటు,ఓ.ఆర్.యస్. ప్యాకెట్లు ఇవ్వాలని,ప్రమాద బీమా,వర్తించే సౌకర్యం, కల్పించాలని ప్రతి గ్రామానికి ఒక్క టీ.ఎ.ను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తు ప్లకార్డులతో, నిరసన తెలిపారు.ఈ కార్యక్రమం లో గ్రామ కార్మిక సంఘం అధ్యక్షుడు రాముడు, తదితరులు పాల్గొన్నారు.

నీరు సకల జీవకోటికి ప్రాణాధారం

- అసోసియేట్ డీన్ డాక్టర్ విజయలక్ష్మి

టీ మీడియా, మార్చి 22, మహానంది: నీరు సకల జీవకోటికి ప్రాణాధారమని అసోసియేట్ డీన్ డాక్టర్ విజయలక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం మహానందిలోని ఆచార్య ఎన్జీ రంగ వ్యవసాయ కళాశాలలో అసోసియేట్ డీన్ డాక్టర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో, ఎన్ఎస్ఎస్ ఇన్చార్జి డాక్టర్ సరోజిని దేవి అధ్యక్షతన ఘనంగా అంతర్జాతీయ నీటి దినోత్సవం నిర్వహించారు. వ్యవసాయ కళాశాలలోని విద్యార్థినీ, విద్యార్థులకు నీటి ప్రాముఖ్యత, నీటి సంరక్షణ విధివిధానాలు గురించి కళాశాల అధ్యాపక బృందం అవగాహన సదస్సు నిర్వహించారు. డాక్టర్ శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ. నీటి పరిరక్షణ పద్ధతులు, నీటి కోసం జరుగుతున్న ప్రాంతీయ, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎదుర్కొంటున్న నీటి సమస్యల గురించి,అవగాహన కల్పించారు.కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. విజయలక్ష్మి మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం ఎంతో ముఖ్యమని, భూగర్భ జలాల పరిరక్షణ, అడవుల పరిరక్షణ తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం కళాశాల విద్యార్థిని,విద్యార్థులకు వ్యాసరచన,తదితర పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయభాస్కర్, డాక్టర్ స్వరాజ్యలక్ష్మ